REGD. No. HNL 18 ESTD. 1930 13-4-1990 శుక్రవారం రు. 1.50 పై

జమీందారైతు

సంపుటి: 61 సంచిక 15 స్థాపకులు: నెల్లూరు వెంకట రామనాయుడుగారు • • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకులు: నెల్లూరు శోభేంద్రప్రసాద్

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు

చెన్నారెడ్డిపైముస్లింలు హరిజనుల యుద్ధం

రాజధానిలో ముస్లింలు, రాష్ట్రంలో హరిజనులు రాజా చెన్నారెడ్డి రాజకీయంపై యుద్ధం ప్రకటించారు. ముస్లింలు మిత్రులుగా నడిస్తున్నకేగాని వారి ప్రవాహికి అరగ బెట్టలేమేలేని ముస్లిం లీగ్ నాయకులు నలాపుర్దీన్ ఉవైసీ బయటపడిపోతున్నాడు చెన్నారెడ్డి మంత్రి మండలిలో మహమ్మద్ జానీ వున్నప్పటికీ. ఆయన గుంటూరుకు చెందినవ్యక్తి. అందువల్ల అసలు సాహెబ్‌గా జానీకి ఆదరణ రావటంలేదు. కాంగ్రెస్ పాయిజన్ జాతీయసమైక్యతా నినాదాలు పనికొస్తాయేగాని, ముస్లింలను కూడగట్టి సెక్యులర్‌గా ప్రవర్తింపజేయ డానికి వీనాతూ పనికిరాదేమో. ఇప్పుడు చెన్నారెడ్డి దుట్టూ చేరుతున్న ముజఫర్ షా (లోగడ కొచ్చిన్ రేర్మన్) వంటి వాడు నిసలైన ముస్లింలదృష్టిలో ఓట్లుతేలేనివారే

చెన్నారెడ్డి పెట్టింపన సెల్ఫీ సంస్థమూడా అలాంటిదేనని ముస్లిం అభిప్రాయం క్రింద్రటిసారి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి కాగానే రమీజాబీ కర్త పోలీస్ కస్టడీలో దనిపోగా వారంరోజులు రాజధాని

రాజధాని రాజకీయాలు
మా ప్రత్యేక విలేకరి

కళ్ళుళోమునిగింది. ముస్లిం నేతలు వరకూ తెలుగుదేశానికి వ్యతిరేకంగా, కాంగ్రెస్‌తోకలసి, రాజధానిలో కార్పొరేషన్ పాలనచేశారు. ఇప్పుడు చెన్నారెడ్డి ముఖ్యమంత్రికాగానే, ముస్లిం-తెలుగుదేశం రేతులుకలిపాయి. అంటే అంతా సాఫీగా సాగే అవకాశంలేదన్నమాట.

అ. లేద్కర్, జగజీవన్‌రాం పేరిట కొందరు హరిజన నాయకులు చెన్నారెడ్డికి వ్యతిరేకంగా ప్రకటనలు చేశారు. ఇందుకు గోకా రామస్వామి సారథ్యం వహించారు. లోగడ ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డి వుండగానే తొలి తరగదా గోకా రామస్వామితో రాగా, అప్పుడే ఆయన రాజీనామాయిచ్చి ర్యజమెత్తారు అనాదినుండీ చెన్నారెడ్డికి వ్యతిరేకంగానే వుంటూవచ్చారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు సీటుకూడాకావాలంటా చెన్నారెడ్డి అర్థంపడేసరికి, గోకా రామస్వామి విజృంభించారు. అసంతృప్త ఆయన కూడా కొందరికి సీట్లు యిప్పిస్తానని రిల్లీ తీసుకెళ్ళారని, అందులో సీట్లురాక నష్టపోయిన అభిమానులు దుమ్మెత్తిపోశారని లాబీవర్గాలంటున్నాయి. తరువాత గోకా రామస్వామి సహకారసంఘాలు పెట్టింది ఏవో తప్పులు పరుతున్నాడు. అయ విప్పుతు జగజీవన్‌రాం జయంతి పేరిట రగాకాలు పెట్టుకున్నాడుగాని చెన్నారెడ్డి పీఠిని తెక్కజేయకంటేమ మంత్రిపదవి పోగొట్టుకున్న కోనేరు రంగారావుమాత్రం చెన్నారెడ్డి పటన ప్రకటనల రాక్షసుడుగా పరిణమించాడు. చివరకు చెన్నారెడ్డికి కోనేరు రంగారావు కవరం కావలసి వచ్చిందన్నమాట.

* * *

పులిమర్రలు బయటపడినట్లు ఇన్సైడర్ చెన్నారెడ్డి స్వభావం ఒక్కొక్క తీరులో తెలియవస్తున్నది. లోగడ ముఖ్యమంత్రిగా వున్న ఆలోచనలు, అవరణాలు మళ్ళీ తెరపైకి తెస్తున్నాడు. సెల్ఫీసంస్థను తిరగదోడాడు. అకాయిలను పునర్వ

—కారవ 7 పేజీలో

1 రేపటి విమానాశ్రయంలో పరస్పర పలకరింపులు విసుడుకొని నోటిలోంచి వస్తు కొంటున్న మాజీప్రధాని రాజీవ్‌గాంధీ, ఉపప్రధానమంత్రి ఎన్ జనార్దనరెడ్డి; కాంగ్రెస్ హరిజన అధికారాన్ని అల్పురంగాచూస్తున్నారు ఆనం సంజీవరెడ్డి

NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

Estd. 1983 PHONE: 6648

Nellore Central School

NELLORE CENTRAL SCHOOL NCS DISCIPLINE DUTY DEVOTION NELLORE

Rohini Nagar, Muthukur Road, Nellore-3
(Affiliated to Central Board of Sec, Education. New Delhi)

Admissions Start from 15-4-1990
for JKG, SKG & 1 to VI Classes

HOSTEL FACILITY AVAILABLE
Bus and Van Service available for Students residing in Nellore Town

NOTE : 1 **JKG and SKG.** Classes will function as usual in our **School at Gandhi Nagar** Behind Co-op Central Bank, Nellore-524 001

2) For full particulars, please contact our School Office at **Gandhi Nagar-Nellore.**

K. S. Rao
CORRESPONDENT

స్వాతంత్ర్య సమరవీరుడు జమీందారీ పోరాట యోధుడు

వెంకటనారాయణరెడ్డి అస్తమయం

స్వాతంత్ర్య సమరవీరుడు, జమీందారీ రైతోద్యమయోధుడు అన్నివిధాల పరిపక్వత పెరిగినవారి అయిన శ్రీ అడ్డెపూడి వెంకటనారాయణరెడ్డి దీర్ఘకాల అస్వస్థతతో వుండి 10 తేదీ సాయంత్రం స్వగ్రామమైన నూళ్ళపాడు పేట మండలం కోటపోలూరులో అస్తమించారని తెలుపుటకు విచారిస్తున్నాము. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

ఆయన సతీమణి శ్రీమతి సరస్వతమ్మ 1988 మార్చి 7 తేదీ కాలధర్మం చెందింది.

వెంకటనారాయణరెడ్డిగారి పుత్రుడు, డి. పి, వ్యాక్రోగము రాలాపాలం మండలాధికారిగా పనిచేస్తున్నవి. చివర్న వక్షశాతము, పెనుగేక, కిడ్నీ వ్యాధులతో పోరాడుచు సంపాదించుకొన్న రోజులపాటు కోమాలో వుండి విజ్ఞానం తెలియకుండా 10 తేదీ కన్నుమూశారు.

వెంకటనారాయణరెడ్డిగారు ఇటు జమీందారీ ఉద్యమానికి, అటు స్వాతంత్ర్యోద్యమానికి మూలస్తంభమువంటివారు. ఆయన 1941 లో స్వాతంత్ర్యోద్యమములో గూడూరు సబ్‌జైలుకు గెలిచివేళ కన్నవిధంగా పనిచేసినవారు. 1948 క్విట్ ఇండియా ఉద్యమంలో డిటెన్యూగా నిర్బంధింపబడినారు.

వెంకటనారాయణరెడ్డిగారు 1987 మొట్టమొదటి ఎన్నికల్లో గూడూరు రిజర్వ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా మహాజనంతుకైన జస్టిస్ పార్టీ అభ్యర్థి వెంకటగిరి మహారాజుకుమార్తెను 13,838 ఓట్ల తేడాలో ఓడించి రాష్ట్రశాసనసభకు గెలిచారు. తిరిగి 1946 ఎన్నికల్లో అదేనియోజకవర్గంనుండి కమ్యూనిస్టుగా ఎన్నికైనారు. జాతీ కుటుంబాభిమానులవల్లనో లేక రాజకీయాలపట్ల విరక్తితోనో మళ్ళీ ఆ శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి తిరిగి మద్రాసు రాష్ట్రంలో తీసుకువచ్చినపుడు సెలక్షన్ కమిటీలో వెంకటనారాయణరెడ్డిగారు సభ్యులుగా వుండి రైతులకు అనుకూలంగా ఎన్నో మార్పులు చేయించారు. జమీందారీ రద్దుబిల్లు శాసనసభలో ఆమోదింపబడిన వెంటనే తన శాసన సభ్యత్వానికి రాజీనామా ఇవ్వజూపినట్లుగా తెలుపుతూ ఆయన ఆ బిల్లు ఆమోదంతోనే మన శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి వేస్తానని వచనమిచ్చినట్లు వినపడుతుంది.

నీతి, నిజాయితీ, ఋజువర్తన, ఆత్మాభిమానం, గంభీరత, సత్యవాక్పాలనం, సత్యత, సంస్కారం-వీటన్నిటి సమ్మిళితరూపమే శ్రీ వెంకటనారాయణరెడ్డి. తన కంటే చిన్నవారైనా "మీరు" అనితప్ప సంబోధించి ఎరుగరు శ్రీ వెంకటనారాయణరెడ్డి. ఆంధ్ర సంస్కారానికి ఆయన. ఇరవైమంది బిడ్డలు పెట్టడం, ఇతరుల అపోహత్యం తగిలిచడం, ఇరుగుబొరుగాన్ని వ్యవహారం ఇతరులను నొప్పించడం ఆయన స్వభావానికి సరిపడని విషయాలు, అన్నిటికంటే చెప్పకోవడంది ఆయన విశాదంబరత. అర్థశతాబ్దముత్రిగమే వెంకటనారాయణరెడ్డి వంటి పుత్రుడు కాలికుంటవాడు, ఆదర్శ శాసన సభ్యుడులేనని ప్రతీతి. ఇప్పుడు కలికాలికి కూడా అటువంటివారు కానరారనుకోండి. 1987 లో మనజిల్లాలో శాసనసభ్యులైన ఐదుగురిలో ఇద్దరు మాత్రం సజీవులుగా వున్నారనిసంతోషపడేవాళ్ళం. అక్షరాలలో

—కొరవ 8వ పేజీలో

"స్వాతంత్ర్యంలేని ఉద్యోగం నాకొద్దు"

[1980 మార్చిలో శ్రీమతి ఇందిరా గాంధీగారు కాంగ్రెస్ ప్రచారకులు కోటపోలూరు వోయవలసిన వారికి అతిథ్యమిచ్చారనే నేరంపై శ్రీ అడ్డెపూడి వెంకటనారాయణరెడ్డిగారిని సంజాయిషీని అడిగినందుకు నిరసనగా తన గ్రామమునకు ఉద్యోగానికి ఇచ్చిన రాజీనామా లేఖ పాఠాన్ని దిగువ ఇస్తున్నాము.—సం.]

"మహాశయా:—

నేను యీనెల 19 తేదిన సత్యాగ్రహం అతిథ్యమొసగితినన్ని అల్లర్లుసగం దుంకు యొడుకుగాను కక్షసర్యం పుట్టు కొనగూడదో తెలుపవలసినదని సూచించిన పేట డిప్టీకలెక్టరుగారు అడిగినందుకు నేను దేశసేవ చేయువారికి అతిథ్యమైనా యివ్వకుండజాలను యిది కనీస చర్య తీసుకోతగినచర్య అయినయడం నేను

మునసబుగా వెంకటనారాయణ రెడ్డి రాజీనామా లేఖ

అర్థంతరమనెప్పజాలనని యీనెల 22తేది కాలిపద్ద ప్రాణిమ్యియుండిని తదుపరి దాడు తమదుపంపిన సస్పెండు అర్డరు యివ్వగా తీసుకుంటిని.

"దేశసేవా దురంధరులగు సత్యాగ్రహులు తమస్వార్థమును యెంతమాత్రము మనవలె గమనించక వారి సర్వస్వమును దేశము కొరకు ధారబోయుచున్నారు ప్రాణములను దేశమునకాహుతి చేయుచున్నారు. మితిమీరినబాధలు గమనుభవించుచుండు వరలి దేశము కొరకు పడరానిపాట్లు పడుచున్నారు. ఇంత అంత అవసేల. దేశసేవయే తమ వృత్తిగాను వ్యాపారముగాను భావించుచున్నారు. మన నోదడులు యిటువంటి త్యాగశీలుడను తమ బాటిన పస్తుబెట్టి ని మనవుతు కుటింపగలరు?

"ఇట్టిపనులకే సస్పెండు చేయబడు ఆ పదవి గౌరవకరమగుదని నా అభిప్రాయము యీ పదవి గౌరవకరమైనదని తలచుచుంటినిగాని యింతటి జాతిసత్వపు పని అని ఎన్నడును తలచియుండలేదు. ఈ విధముగా అగౌరవింపబడిన పదవి నందుండుట యుక్తముగాదని తోచినందున బుద్ధిపూర్వకముగా త్యజింపదలచి ఈ రాజీనామాలేఖను వ్రాయుచున్నాను.

"తమకిష్టమైనవారికి తుంటిపెట్టుటకు కూడా స్వాతంత్ర్యములేని యీ నౌకరీ నేనేకాదు. ఏ గ్రామమునకు జేయరాదని మీరు భావింపకుండుట కడుశోచనీయము గ్రామ మేజిస్ట్రేటు తమ వేతనములతో జీవయాత్ర కడుపుచున్నారనిన్ని. యెట్టి నిర్బంధములు లేనిను యెట్లు గౌరవింపబడినను, విశుద్ధజాతిక సహనలేకనని తలచుచున్న తరువును యీ రాజీనామా లేఖతోనైనను మార్పు లేనుకొందురని నమ్ముచున్నాను యిట్టి స్వాతంత్ర్యము లేని ఈ ఉద్యోగము నంతమార్గము చేయజాలక రాజీనామా యొసగుచున్నాను. గనుక తప్పక అంగీకరింపప్రార్థన.

ఇట్లు నిలేయుడు,

ది నెల్లూరుజిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల యూనియన్ లిమిటెడ్

8692/ఎ/88 తేది 6.4.90

నోటిఫికేషన్

1990-91 సంవత్సరానికి సింగరేణి కాలరీస్‌వారి నుండి కొనుగోలు చేయబడిన బొగ్గు సుమారు 250 టన్నులు (8 లెలకు 60 టన్నులు) లారీలలో రవాణా చేయుటకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి ఒక ట్రిప్పుకు 10 టన్నులు తగ్గకుండా రవాణా చేయవలెను. కాపున లారీ యజమానులు తమ రేటును అన్ని బర్తులలో కలిపి తెలుపవలెను. టెండర్లలో పాల్గొనువారు రు. 5000/- కాంటాక్టు డిపాజిట్ గుర్తింపబడిన బ్యాంకులో జమ చేసినట్లు, యం. డి. సి. యం. పి యు లి. నెల్లూరు వారిపేర పొంది జతపరచవలెను. అట్లు జతపరచని టెండర్లు అంగీకరింపబడవు టెండర్లు 28.4.90 తేదీ 2 గం॥ వరకు తీసుకొనబడి అదేరోజు 3 గం॥కు తెరువబడును.

టెండర్ల సమయము పొడిగించుటకు లేదా అపివేయుటకు ఈ క్రింది సంస్థకు హక్కు వున్నవి.

సూచన:- ఆమోదింపబడిన టెండరుదారుడు రు 25000/- లకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ జమచేయవలెను.

-జనరల్ మేనేజరు

పినాకినీ తీరం

చిలిపినవ్వుల చిద్విలాసం!

ఈ వారం మొదటిపేజీలో తొమ్మిదిరాష్ట్రాలు - మాజీ ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ, వ్యవసాయశాఖామాత్యులు శ్రీ వేదుర్లపల్లి జనార్దన రెడ్డి ఎట్లా విరగబడి నవ్వుతున్నారో! నవ్వుకు నానార్థాలంటారు కొందరు; నవ్వు నాలుగు రాళ్ళంటారు అని మరికొందరంటారు. బహుశా రెండవది స్త్రీలకు వర్తిస్తుందేమో! కాని మగజాతి నవ్వుకువున్న నానార్థాలేమిటి? ఇప్పుడు రాజీవ్-జనార్దన్ పట్టరాని నవ్వుకు ఏమి అర్థాలు చెప్పుకోగలం? బుద్ధిగల ఏ ఆలోచనా తట్టడంలేదు. కాబట్టి నవ్వుకు ముందువరిగిన సంభాషణ ఇదిఅట విమానాశ్రయంలోకాస్తదూరంగా నిల్చొని నవ్వుతుండిన జనార్దనరెడ్డిని సమీపిస్తూ రాజీవ్‌గాంధీ అన్నారట. What is that mischieveus laugh Janardan?

సందు దొరికిందిగదా అని జనార్దనరెడ్డి సంధించాడట— I have not started mischief so far, Sir అని! తన ప్రశ్నకు సరైన సమాధానం అనుకున్నారేమో రాజీవ్ గాంధీ పకపక నవ్వు చల్లుతున్నారు; ఆయనకు రాయన తోడయ్యారు. ఈవిధోదాన్ని 'దమ్ముకిరి, రెప్పవలె వూటున్న శ్రీ ఆనం సంజీవరెడ్డి' పంజాయతీరాజ్ మంత్రి శ్రీ ఆర్. వెంగళరెడ్డి చూచి వారూ నవ్వు లందుకున్నట్లున్నారు.

పిర్దరి నవ్వుల సరసాన్ని చూస్తే మీకేమనిపిస్తుంది? ఈ రాజీవ్‌జీయే నా జనార్దన్‌కాకెడ్డిని నిర్దాక్షిణ్యంగా నిర్యాగమైటంగా ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షతనుండి పూడలెక్కి అవమానించింది? ఈ రాజీవ్‌జీయేనా నాయకత్వ ఎన్నికలో పెద్ద ప్రహసనాన్ని నడిపించి జనార్దనరెడ్డి కాకుండా వెనక్కు నెట్టించింది? ఈ రాజీవ్‌జీయేనా నాయకత్వానికి పోటీచేసిన వ్యక్తిని అప్రధానమైన అవమానించడానికి వుద్దేశించిన వ్యవసాయశాఖ ఇస్తే చూస్తూ కిమ్ అనకుండా వుండేది? నేలకు కరచుకునేటట్లు కొడుతున్నా ఎప్పటికప్పుడు కంటుకంటకు పైకెగసి కిల్లీ అగ్రనాయకుల సేవాభాగ్యపు సంతృప్తి మాత్రం మిగుల్చుకుంటున్న వ్యక్తేనా ఈ జనార్దనరెడ్డి? ఎన్ని యుద్ధాలలో ఓడినా, ఎన్ని గాయాలతగిలినా నిశ్చలంగా నిర్వికారంగా దొరుకునా ఇటువంటి సేవ అని అకుంఠిత నిష్ఠాసంతో వుండడమే తెలిసినవారా ఈ జనార్దనరెడ్డి? నిజమైనవిధేయం వుండేది హైదరాబాదులో కాదు, ఢిల్లీలో అనే సూక్ష్మం తెలిసి దరచుగుణంగా నడచుకుంటున్నవారా ఈ జనార్దనరెడ్డి?

ఏమైనాకాని, రాజకీయనాయకుల నవ్వులు చూస్తుంటే, సరసాలు వింటుంటే, కొగతం అలు కంటుందేనాశేదో అనిపిస్తుంటుంది!

పాతరోజులు జ్ఞాపకానికొచ్చాయి!

రాజీవ్ ప్రస్తావన వచ్చింది కాబట్టి ఢిల్లీలో జరిగినా, రాజీవ్‌కు సంబంధించిన విషయం మనందరికాబట్టి ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. గతవారంలో ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో పెక్కుమంది నాయకులు రాజీవ్ గాంధీని వాడుకుంటివలెనాటి; ఇలా నడవకోకాతి, అలాచేయాలని అడేశాలుకూడా జారీచేశారట. ఆరికారాంతమునందు చూడవలయు కాబోయయ్య పోకాగ్యముల్ అన్నట్లు అయన ప్రధానిగావున్నన్ని రోజులలో వోలెత్తుకుంటూ చెప్పుకోలేక తేలుకా పడివుండిన వారంతా ఒక్కసారి పులులై గాండ్రించారంటే ఏమనుకోవాలి? రాజీవ్ కాక, భారత ప్రధాని చెప్పాలా వంటివుండంటివారు అధికారంలో వున్నప్పుడే వైనాయుర్ధ సమయంలో పార్టీసత్యం దిక్కారానికి గురియయ్యాడు. అప్పటి రక్షణమంత్రి కృష్ణమీనన్‌కు కమ్యూనిస్టు పక్షపాతి అనే అపప్రథ వుండేది; అయినంటే నెహ్రూకు వల్లమాలిన అభిమానం వైనాలో టీటలికి కృష్ణమీనన్ కరకుడని పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుల నిశ్చితాభిప్రాయం. అప్పుడు జరిగిన పార్టీసిటింగులో మనమంతయ్య తోడదారు "నిన్ను ప్రేమిస్తున్నామని నీ కుక్కనుకూడా ప్రేమించమంటావా" అని కోపంగాను నిలదీసి అడిగారు సభ్యులు బరిలెగింపుకు పూనుకుని చెప్పాలా కృష్ణమీనన్‌ను మంత్రివర్గం నుండి తొలగించకపోయింది కాదు. ఇప్పుడు సమయం రాజీవ్ గాంధీ కూడా సరిగా అటువంటి స్థితినే ఎదుర్కోవలసివచ్చింది. అయితే ఎటువంటి సన్నిహితులైనా మంత్రిపదవిని నీడని వ్యక్తికాబట్టి, తనమీదగుప్పించబడిన విమర్శలకు ఇరవసభ్యులవలె తానూ అనందిస్తూ కూర్చున్నారు.

ఒకరాష్ట్రానికి ప్రధాని గా శ్రమిస్తూ

—కొరవ 12వ పేజీలో

మీ పాత గ్యాస్ స్టోవును క్రొత్త గ్యాస్ స్టోతో మార్చుకోండి

EXCHANGE YOUR OLD GAS STOVE WITH NEW ONE



మీ పాత స్టవ్ వోవెన్‌గాని, ఫ్రంట్‌గాని ఇచ్చి రూ॥ 200/- వరకు తిరిగి పొందుటతో క్రొత్త గ్యాస్ స్టోను పొందండి

స్టెయిన్‌లెస్ స్టీల్, ఇత్తడి బర్నర్లు, ISI మార్క్ గ్యాస్ స్టోలు రెండు సంవత్సరముల గ్యారంటీతో మావద్ద లభిస్తాయి

గ్యాస్ స్టోలు కంపెనీ ట్రిక్స్ మెకానిక్‌లచే మావద్ద రిపేరు చేసి ఇవ్వబడును

అన్నిరకములైన గ్యాస్ స్టోలు విడిభాగాలు సరసమైన ధరలకు మావద్ద లభిస్తాయి.

రెడ్డి & రెడ్డి ట్రంకురోడ్డు నెల్లూరు Ph. 3666

జిలేబీకబుర్లు

పైశాచికం!

కాశ్మీర్ ఉగ్రవాదులు అపహరించుకొనిపోయిన కాశ్మీర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ముషీర్ ఉల్-హక్, అతని అంతరంగిక కార్యదర్శి, హెచ్. ఎం. టి. శ్రీనగర్ యూనిట్ మేనేజరు హెచ్. ఎల్. భేరాలను కాల్చిచంపి, వారి మృతదేహాలను వీధులలో పారవేశారు. ఈ హేరదురంతానికి తల్లడిల్లని, కంటతడిపెట్టని భారతీయుడులేడు.

ఎంత ఆందోళనపడైనా వెలిబుచ్చవచ్చు, పాకిస్థాన్‌ను ఎంత తీవ్రపదజాలంతోనైనా హెచ్చరించవచ్చు, ఎన్నిసార్లైనా చెప్పవచ్చు— ఈ ముగ్గురి దారుణహత్యలకు కేంద్రంలోని నేషనల్ ఫ్రంటు ప్రభుత్వానిదే బాధ్యత! రాజకీయంగాదేన్నున్న ఆరోపణకాదిది; పత్రికలలో వస్తున్న వార్తల ఆధారంగా రాకతప్పని నిర్ణయమిది. కాశ్మీర్ ఉగ్రవాదులు ఈ ముగ్గురి విడుదలకు ముందు విధించిన షరతు— ప్రభుత్వ నిర్బంధంలోవున్న ముగ్గురు ఉగ్రవాదులను విడుదలచేయాలనేది. కాని తర్వాత వారు తమకోర్కెను సవరించుకొని ముగ్గురు ఉగ్రవాదులలో ఒక్కరిని విడుదలచేయవలసిందని, శ్రీనగర్‌లో కర్ఫ్యూను కొంత సడలించవలసిందని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ సవరించిన షరతులకుకూడా అంగీకరించవద్దని ఆదేశించిందట.

ఈ ముగ్గురి హత్యకు దేశం దిగ్భ్రమచెందితే, హతులకుటుంబీకుల హృదయాలు ఒక్కొక్కటి ఒక్కొక్క అగ్నిపర్వతంలా సెగలు పొగలు క్రక్కుతున్నాయి. హెచ్. ఎం. టి. మేనేజరు భేరా మృతదేహం అతని స్వస్థలమైన చండీగఢ్‌కు తీసుకపోతే, అతని బంధువులెవరూ పంజాబు గవర్నరునుగాని, కేంద్రమంత్రులు పెర్నాండెజ్, అజయ్‌సింగ్‌లనుగాని, ప్రభుత్వానికిసంబంధించిన ఏ ఒక్కరినీ మృతదేహంవద్దకు రానివ్వలేదు; తిట్టిపోశారట. అదేవిధంగా అంత్యక్రియలకు తిట్టికి తీసుకపోబడిన వైస్ ఛాన్సిలర్ ముషీర్ ఉల్ హక్ శవంవద్దకు ఏమంత్రినీ రానివ్వలేదట

వారందరి అక్కసుకు కారణం ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె డాక్టర్ రూబియాను కాశ్మీర్ ఉగ్రవాదులు అపహరించినప్పుడు ఆమె ప్రాణాలు కాపాడడంకోసం ఐదుగురు ఉగ్రవాదులను విడిపించిన ప్రభుత్వం, ఇప్పుడు ముగ్గురి ప్రాణాలు రక్షించడంకోసం ఒక్క ఉగ్రవాదిని విడిపించలేకపోయిందా అనేది. ప్రాణం అనేది ఎవరిదైనా ఒకటేగదా! పెద్దవారి ప్రాణాన్ని కాపాడడానికి ఒక సూత్రం, ఇతరుల ప్రాణాలు రక్షించడానికి మరోసూత్రమునా? ఇది హేరం, దారుణం అనేది వారి అభిప్రాయం. హతులు బంధువులే కాదు, హత్యోదంతం తెలిసినక్షణంలో దేశంలోని ప్రతిఒక్కరి ప్రతిస్పందనా అదే! రూబియా అపహరణ సమయంలో ఉగ్రవాదులతో సంప్రతింపులకు ఎందరిని ప్రయోగించవలెనో అందరినీ ఉపయోగించారు; ఆఖరుకు అంహాబాదు హైకోర్టు న్యాయమూర్తి ఒకరు జోక్యం కల్పించుకున్నారనే వార్తకూడా వచ్చింది. అంతేకాదు, ఈ విషయంలో పాకిస్థాన్‌తో సంప్రతిందారనే పదంతులుసైతం వ్యాపించాయి. ఈ ముగ్గురి అపహరణలో ఆ తీవ్రతేకనబడకపోవడం దురదృష్టకరం.

కాశ్మీరు వైస్ చాన్సిలరు, అతనికార్యదర్శి, హెచ్. ఎం. టి. మేనేజర్లను పట్టపగలు బహిరంగపీడులలో కార్లనుండి బయటకులాగి అపహరించుకొనిపోవడం జరిగిందంటే, శ్రీనగర్‌లో ప్రభుత్వమే లేదనుకోవాలి; అది ఉగ్రవాదులేలో వున్నదనుకోవాలి. ఒకరు కోరవలసిన అవసరంలేదు— ఇంతహేరంగా విపులమైన గవర్నరు జగ్మోహన్ దడ్డ పెట్టి పదవిపదలుకొని వెంటనే తిరుగుముఖంపట్టాలి. తనకుమార్తె ప్రాణరక్షణ విషయంలో రూపిన శ్రద్ధాసక్తులు, ముగ్గురు అధికార్ల ప్రాణాలు కాపాడడంలో రూపలేదనే అపఖ్యాతిపాలైన ముఫ్తీ మహమ్మద్ సయీద్ కూడా వైదొలగాలి; అప్పుడిప్పుడైనా ప్రజలలోవిశ్వాసం కలగదు.

కాశ్మీర్ పరిస్థితి క్షీణతతో ప్రధాని వి. పి. సింగ్ పాకిస్థాన్ మీద విరుచుకపడితే లాభంలేదు. తమ ప్రభుత్వం పదవీచ్యుతమైతర్వాత కాశ్మీర్ సమస్య అలవిగానిదైపోయిందనే సత్యాన్ని సింగ్ ప్రభుత్వం గుర్తించాలి. పంజాబ్‌లోనూ కొత్త ప్రభుత్వం కొత్తమార్పునేమీతీసుకరాలేకపోయింది. రెండురంగాలలో హేరంగా విపులమైంది. అన్ని పార్టీలు అందరు వాదులు సంహా సహాయ సహకారాలతో ఈ విషమ పరిస్థితిని అధిగమించుటకు ప్రస్తుతప్రభుత్వం తనశక్తినంతా వుపయోగించాలి!

జిల్లా వార్తలు

12-4-1940

12 పేజీలు అణా

ఇడుపులపాడు

రైతాంగ విద్యాలయం

ఏప్రిల్ 9 తేదినుండి ఇడుపులపాడులో ఆంధ్ర రైతాంగవిద్యాలయం ప్రారంభింపబడును. ప్రారంభోత్సవం ఆంధ్ర ప్రథమ సంపాదకులగు శ్రీ న్యాయపతి రాఘవరావుగారిచే జరుపబడును. విద్యాలయ ప్రిన్సిపాల్‌గా అమెరికాలో విద్యనభ్యసించిన కె. వి. కృష్ణయ్య ఎం. ఎస్సెస్. డి గారుండుదురు. ఇడుపులపాడుకు దీరాల రైల్వే స్టేషన్‌లో దిగి బస్సులో వెళ్ళవలెను.

లక్ష చోరీ

ఇంక దొరకవలసింది

రూ 201 లు మాత్రమే.

3 తేదిన వెల్లూరు రాజాశాపీసు ఖజానాలో పోయిన లక్షరూపాయల దోపిడివిషయమై ఇంతవరకును క్రింది మొత్తాలు దొరికినవి.

1) 7 తేది మధ్యాహ్నం రూ 9800 లు
2) 8 తేది వరాలు రూ 89:99 లు
3) 9 తేది ఉదయం రూ 400 లు
4) 9 తేది సాయం తం రూ 300 లు
5) 10 తేది ఉదయం రూ 300 లు

ఇవి కాక దొంగవంతిని రూ 201 లు మాత్రమే

వెంకటగిరి

జాతీయవారసంధ్యలో 9వ తేదీన ఇంటా దొంగవద్ద శ్రీ చీళ్ళ గురువారం గారధ్యక్షతనసభజరిగింది. గురువారం గారు జాతీయజాతాజాగ్ చరిత్రము, యుద్ధపరిస్థితులు మన రాజకీయ క్షేమ పరిస్థితులు గురించి చక్కటి ఉపన్యాసం గావించారు. వీరం రామనారాయణగారు

50 ఏళ్ల క్రితం ఈ వారం

కూడా వుపన్యసించిరి.

నెల్లూరు ప్రభాత ప్రెస్ నోటీసు

మదపూరు కోదండరామరెడ్డి గారి "ప్రభాత" ముద్రణాలయాన్ని పోలీసువారు 10 తేదిన సోదాచేశారని విదితమగు "స్వతంత్రభారత" న్యూస్ పేపరు యిరవుట ముద్రింపబడుచున్నదని అనుమానంచేత యిది జరిగింది. కాని ముద్రణాలయంలో ఏమీ దొరకలేదు.

మందాపా కాల్పులు

విశాఖపట్నం జిల్లా మన్యం సాఎస్టేటులోని గుడారి రాజమణిపురం రైతులపై పోలీసువారు జరిపిన కాల్పులలో 5 గురు స్త్రీలు పురుషులు చనిపోయారు. 38 మంది స్త్రీలు గాయపడినారు. దీనిపై ప్రభుత్వం నియమించిన పరిశీలనలో అరెస్టు చేయబడినవారిని పోలీసులు తీసుకపోకుండ అర్థరాత్రులలోను కాల్పులకు కారణమైనవని తెలుపబడినది. సాయుధులుగు పోలీసు బృందము గ్రామం ముట్టడించినప్పుడు కాల్పులు జరపకుండగనే స్వచ్ఛందంగా తుపాకులు లేకుండ అంతగ పరిస్థితులు విషమించినవా అనేది ముఖ్యవిషయం

అల్లూరు శిక్షణ శిబిరానికి కదగండ్లు

7 తేది అల్లూరులోజాతీయ కాంగ్రెసు కాండిడేట్ శిక్షణ శిబిరంలో ఉపన్యసించిన కంకరయ్యగారికి యింటర్వ్యు మెంటు వుత్తర్వుయిచ్చారు. శిబిరకారం వహస్తుడిన అల్లూరు రంగయ్యగారిని కూడా యింటర్వ్యు చేశారు. పాలాలు చెప్పడానికి గుంటూరు నుండి వచ్చిన పి. వి. శివయ్యగారిని 24 గంటలలో గుంటూరు వెళ్ళమన్నారు.

* * *

పాట్నాలో 6 మైళ్ళదూరంలో రోజు సైకిలు కంపెనీ నిర్మించబడింది. ఒక దినం 8 గంటలలో 150 సైకిళ్ళు తయారుచేయుటకు యేర్పాట్లు గలవు. ఈ యంత్రములు ఆస్ట్రేలియా నుండి తెప్పించబడినవి.

మద్రాసులో తెలుగువారికి అమర్యాద

తెలుగువారికి సాంస్కృతికంగా, పరిపాలనాపరంగా రాజధాని హైదరాబాదు అయినప్పటికి, ఆనుబంధరీత్యా వ్యాపారపరంగా మద్రాసే నిజమైన రాజధాని. సగం మద్రాసు జనాభా తెలుగువారో, తెలుగువారి సంతతో అయివుంటారు. వ్యాపార, పారిశ్రామిక రంగాలలో తెలుగువారిదే పైచేయి. అయితే అపహాస్యగరంలో తెలుగువారిని రెండవరకగతి పౌరులుగా చూస్తున్నారు. అవమానాలపాల్జేస్తున్నారు.

రైలెక్కితే తదనుంచే అరవల ఆగడాలు మొదలౌతాయి. కూర్చొనివున్న వారిని దడాయించి లేపుతారు; లేవకుండే బందబూతులు తిడ్తారు. వారికి రిజర్వేషన్ కూడా వుండదు-పైగా లేసేది సారాయి, బియ్యము స్మగ్లింగ్ వ్యాపారం. తెలుగు హ్యాసింజర్లను ప్రక్కకుతెట్టి, సీట్లపైన క్రింద దొంగసరుకు నింపుతారు.

మద్రాసులో తిరిగే తెలుగు కార్లంటే పోలీసులకు అలుసు. ఆంధ్రా నంబరు



కవ్వస్తేరాలు-సిగ్నల్స్ పాటించినా, నిలిపేసి రాంగ్ రూట్‌లో వచ్చావని రకాయిస్తారు. తెలుగుగర్జపీద వీరాని పీడల్లాగా ప్రతిరోజూ-ఆ పోలీసుముందు పిల్లలు కావలసివస్తున్నది. దబ్బిస్తే, దండం పెట్టో తప్పించుకోవాల్సి వస్తున్నది. ఎటి ఆర్ అధికారంలో వున్నన్నాళ్ళు, పోలీసు జులుం కొంత తగ్గివుండింది; ఇప్పుడు మళ్ళీ మొదలైంది.

చెన్నారెడ్డిగారు తమిళనాడు ముఖ్యమంత్రితోమాట్లాడి తెలుగువారికి మద్రాసు నగరంలో కనీస మర్యాద లభించేటట్లు చూడాలి.

నెల్లూరు —వాస్తు రామచంద్ర

ఆర్ టి సి బస్టాండులో బస్సుల ఆగడాలు

నెల్లూరు ఆర్ టి సి బస్టాండుకు రెండు గేట్లున్నాయి. లెక్కప్రకారం లోపలికి ఒకటి; బయటికి ఒకటి. కాని రెండింటికీ, రెండు గేట్లనూ వాడుతున్నారు. ఏ బస్సు ఏ గేటునుంచి లోపలకుపోతుందో, ఏగేటు

—కొరవ 10వ పేజీలో

కరెంటు పోయిందని చింతొద్దు

మీకు కావలసిన నదుపాయాలు ఫ్యాన్, లైట్లు, టి. వి. ఆగిపోవు. జెనరేటర్ల మాదిరి శబ్దంలేదు. ఇంట్లో కాలుష్యం లేదు. స్విచ్‌లు మార్చాల్సిన అవసరం లేదు. జెనరేటర్లతో పోల్చితే అత్యంత "కారు చౌక" మా

'వజ్రా ఎలక్ట్రానిక్ జెనరేటర్'

ఒకసారి మాదర్శకు నర్చిచూడండి

ఫోన్ : 3445, 3436.

ఇండస్ట్రియల్ డీజెల్స్-నెల్లూరు.

ఈ ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని ఛేదించే అభిమన్యులు లేరా?

"శ్రీమతి అన్నపూర్ణమ్మ అనే పెద్దమనిషి నెల్లూరు ట్రాఫిక్ పోలీసు వారి ఇష్టారాజ్యానికి నెల్లూరు టౌన్ లోని రద్దీ ఎక్కువగాగల రోడ్లపై పాదచారులు అటు ఇటు రాకపోకలు సాగించడానికి ఎక్కడా వీల్రైట్స్ లేవు. ముఖ్యంగా ట్రంకు రోడ్డులో రాకపోకలు చేసేటప్పుడు ఇబ్బంది ఎక్కువగా వుంది. మీడియా ద్వారా ఆ ఊరిలో కనీసం తెప్పించి టౌన్ లో ముఖ్యమైన రోడ్లపైన అవసరమైనచోట్ల వీల్రైట్స్ వేసేటట్లు చూడవలసిందిగా కోరుచున్నాను."

అంజనమ్మగారి సూచన చాలా ముఖ్యమైంది. అక్కడక్కడ దర్శనమిస్తూ రగిలింది. టౌన్ లో జనాభా సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఇంకా పెరుగుతున్నది. ఎన్నులారీలు, బస్సులు, ఆటోలు, రిక్షాలు, స్కూటర్లు, సైకిళ్ళు ఈ విధంగా సరంధ్రాలైన వాహనాలతో రోడ్లు క్రిక్కిరిసి వుంటున్నవి. అటు దక్షిణం వేదాయపాళెం సెంటరు మొదలు ఆత్మకూరు బస్టాండు వరకు అక్కడ నుంచి బోడిగాడితోట వరకు అ రాకపోకల రద్దీ ఎంత భయానకరంగా వుంటుందో చెప్పలేము. ట్రంకురోడ్డు, ఒకవే ట్రాఫిక్ క్రింద లేక్కా. కానీ ఉన్న ట్రాఫిక్ నమోదు వుంటుందిరద్దీ సుబేదారు పేటరోడ్డు ఒకవేపుకూడా సరిపోనంత ఇరుకుగానుంది. అటువంటిదానిలో టూ వే ట్రాఫిక్ అనుమతించబడుతున్నది. ఇక పన్నబడాకపోయి బయటికిరావడం అనే పద్మవ్యూహం నుంచి బయటపడడం కంటే పెద్దపిల్ల క్రిందలెక్క.

ముఖ్యమైన ఈ రోడ్లలో అవసరమైన రోడ్లు పాదచారులు దాటడానికి వీల్రైట్లు, ట్రాఫిక్ నమ అదుపులో పెట్టడానికి ఒక కానిస్టేబిల్ లేకుండే ప్రజలపరిస్థితి ఏమికాలాలి? ట్రంకురోడ్డునే ఆనుకుని ఈ చివరనుండి ఈ చివరవరకు తీసుకోండి. వేదాయపాళెం సెంటర్లో నుండు నాలుగు ఇంగ్లీషుమీడియం స్కూళ్ళు వున్నాయి. అటు ఆటుకూడా ఆటో లాంచ్చులు దెబ్బనన్. బస్సులో దిగిన ప్రయాణీకులు రోడ్డుకు ఇరువైపులా పోవలసివుంటుంది. బస్సు తప్పకోవడం అక్కడే ఇదుగుచుండిపాలిట్టి రోడ్డుమీద వచ్చిపోయే ట్రాఫిక్ కనపించదు. చిన్నపిల్లలు, ప్రయాణీకులు అటు ఇటు దాటడానికి అక్కడ ట్రాఫిక్, నిలబడ్డ అత్యవసరం. రాజేశ్వరిగుడి, పెద్దాస్పత్రిగేటు, కొండాయపాళెంగేటు, వెంకటరమణ థియేటర్-అంబేద్కర్, డి కె రోడ్లు, కాకేరోడ్డు, ట్రాఫిక్ కంట్రోల్ కావలసిన మరికొన్ని స్థలాలు. ఆర్. టి. సి. బస్ స్టేషనుపక్క రోడ్డుదాటడానికి ప్రజలు పడేబాధ వర్ణనాతీతం. టౌన్ బస్సు రోడ్లపై ఆగుతాయి. బస్సుస్టేషనుండి వచ్చిపోయే బస్సు వుంటాయి. రోడ్డుమీద సాగే ఇతర ట్రాఫిక్ యే ప్రకారం వుంటుంది. ప్రాణాలు పిడికిట్లో పట్టుకొని, నిలబ్రతికితేనే ప్రాణకలిగితా అనుకోవడం అవసరం లేదుకోవలసివస్తున్నది. ఇంత అవసరమైన ప్రజలతోటూడా ఆర్. టి. సి. బస్ స్టేషన్లోకి వచ్చిపోయే ప్రయాణీకులు. శిమంగా దాటడానికి తగిన వీర్పాటు చేయడానికి కనీసపక్షం ట్రాఫిక్ పోలీసు లేకుండాపోవడం విచిత్రంగానుంది. అదే విధంగా మద్రాసుబస్టాండు అక్కడా టౌన్ బస్సు రోడ్లనే ఆగుతున్నాయి; మూడు వైపులకు గా పోలీసులు రోడ్డును ఆక్రమించేస్తున్నాయి. పాదచారులు పోవడానికేగాదు, దరద దాటవాలు సాగడానికికూడా వీలు లేకుండా పోతున్నది. నర్సాసు బస్టాండు ప్రవేశం భాగాన్నది; పండ్ల బండ్లు నిల్చి వుంటున్నాయి. టౌన్ బస్సు లిమిటెడ్ లోపం అపే ఏర్పాటుచేస్తే ట్రంకురోడ్డు రాకపోకలకు ఎంతో భాగా వుంటుంది. టౌన్ హాలు, నాగరోట శివప్రియహోటల్ వద్ద, గాంధీబొమ్మవద్ద, కనకమహల్ వద్ద, ఆత్మకూరుబస్టాండు, పప్పులపిరి వగైరా రోడ్లు పాదచారులు దాటడానికి ట్రాఫిక్ కంట్రోలు అవసరం చిన్నబజారులో అవసరం వుందిగానీ పండ్ల హోల్ సేల్ కొట్లు, కూరగాయల హోల్ సేల్ మార్కెట్ ను అక్కడినుండి తరలిస్తేంపు బ్రహ్మదేవుడుకూడా ఏమీచేయలేడు. కూరగాయల మార్కెట్ తరలింపు ఎవరైనా స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో జరగాల్సిందే కానీ అనధికార్లమాయా లో అ జరగదు. ఎందుచేతనో పండ్ల హోల్ సేల్ కొట్లను అక్కడి నుండి మార్చేయాలోచన మున్సిపల్ కౌన్సిల్ కు రావడంలేదు. ఇందులోకూడా ఏ మైనా రాజకీయాలు వున్నాయా?

కొళాయి కావాలి

రక్తపట్నంనగర్ 19, 20 వార్డుల మధ్యభాగంలో మంచినీళ్ళకొళాయిలేదట. ఆ పరిధిలోనివాళ్ళు నీళ్ళ నీళ్ళ బిల్లులు తిరిగి మిండెరునీళ్ళు తెచ్చుకోవలసి వస్తున్నదట. బడ్జెటుకొన్నిలక్షలువుంటే ఒక్కటూ వాని యాదార్థ్యాగస్థితిని పట్టించుకోవడంలేదని ఆ పరిధి వాస్తవ్యులు ఒకరు రాస్తున్నారు.

పేర్కొనగారయినా చిత్తగించగలిగితే సంతోషం.

కారల్ మార్క్స్ వర్ధంతి

ప్రపంచ కమ్యూనిజం పితామహుడు కారల్ మార్క్స్ చనిపోయి 107 సంవత్సరాలు అయినప్పటికీ ఆయన సిద్ధాంతం ఎప్పటికీ సజీవంగా, ఇటీవల నెల్లూరులో వర్ధంతి సభ జరిపారు. జనశక్తి పత్రికా సంపాదకులు శ్రీ మానవం రామారావు, శ్రీ డి. వి. ఎస్. స్వామి, శ్రీ వి. జగన్నాథరావు, శ్రీ జె. కిశోర్ బాబు రచిత కవితలు చదివారు. తూర్పుయూరపులో కమ్యూనిస్టు ప్రత్యర్థాన్వేషణం - మార్క్సిజం వైఫల్యాలకాని వక్తలు జరిపారు.

కుక్కలకు శిక్షణ

నెల్లూరులో పెంపుడు కుక్కలకు శిక్షణ ఇవ్వడానికి డాగ్ షో కమిటీవిర్పాటు చేసింది. మద్రాసునుండి వచ్చిన నిపుణులైన శిక్షకుల పర్యవేక్షణలో పెంపుడు కుక్కలకు ట్రెయినింగ్ ఇస్తారట. ఆసక్తి వున్నవారు- పశువులాస్పత్రిలో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు.

నెల్లూరు పోస్టాఫీసులను పాడుసెడుతున్నారు!

నెల్లూరు పెద్దపోస్టాఫీసును, ఇతర డివిజన్ ఆఫీసులను అధికారులు పాడు చేస్తున్నారని ఉద్యోగులలో అలజడిగా వుంది.

—కొనసాగింపు 11 వ పేజీలో

సింహపురి

సణుగుడు

× మెక్లిన్స్ యుద్ధంలో విజయపతాకాలు, వీర మరణాలు

× అభ్యుదయసంఘాల అయిపు లేదేమి?

మెక్లిన్స్ క్లబ్ గత వారమంతా కడుపాందక తో పాటు సంతోషం రంజింపజేస్తూ వుంది. రెండు జట్టుకూటములలో ఎవరు కొరవులు, ఎవరు పొరవులన్నది చెప్పి నేను నిష్ఠూరాలు పడలేనుగాని - నల్లనయ్య వేసుకుట్టిందిమాత్రం జె. కె. రెడ్డి; తతిమాది మీరే ఊహించుకోండి!

రీట్లా టక్లబ్ గా ప్రసిద్ధి రెండవ పట్టికే మెక్లిన్స్ సర్వత్ర పట్టికలో మాత్రం జిల్లాలోని పెద్ద తలలన్నీ వున్నాయి. 'హు రన్ హు అప్ ది డిస్ట్రిక్ట్' పుస్తకం అచ్చేస్తే- అందులోని, ఇందులోని పేజ్లు సగభాగం ఒకటౌతాయి. ఎన్నికల సమరంలో తిగివచ్చిన ఎమ్మెల్యే ఎన్నికకు అయినంత ఖర్చు కావడానికి కూడా ఈ తిగినేమ్స్ ఒక కారణం ఎక్కడో పీ హార్ లో, మధ్యప్రదేశ్ లో కాంట్రాక్టులు చేసుకుంటున్నవారని సైరం పోస్టుసేసి, టెలిగ్రాంలుకొట్టి, దూతలను పంపి రావమన్నారంతో నెల్లూరుకు రావించారట కొన్ని పిల్లలకు 'పలువ' గడ్డిపట్టు కూడా వినిపిస్తే. ప్రతి ఓటునూ 'పవిత్ర' మైనదిగానే పరిగణిస్తారు.

పగలు ఆ ప్రాంగణంలో ఆడుగుపెట్టాలంటే ఒక మోస్తరు పడవుండేవారు. వెనుకాముందు చూసే సాదాసీదా క్లబ్

డోలేంద్ర

ఎన్నికకు ఇంత ఆగం, ఇంత రచ్చ, ఇంత ఖర్చు అవసరమా అన్నది ప్రశ్న. ఏదాదికి అరేడుంపం రాండి ఆకర్షిస్తుంటేమో అనుకోడానికి - ఎదికిగిసి యోధాసు యోధులెవరూ అటువంటి కక్కుర్తిగాళ్లేసేరాదు. పరపతి పెరుగుతుందా అనుకుంటే నెల్లూరుదాటితే ఏ పిట్టిక్కబ్బా దీనిని సలుగురుంచనే గుర్తించరు సరదు.

—కొనసాగింపు 10 వ పేజీలో

పేదల దీనస్థితికి అద్దంపట్టిన పుస్తకం

భూమి పుత్రుడు

ఈ గ్రంథము శ్రీ మందాడి కృష్ణయ్య గారు రచించిన కవితల సంపుటి. రచయిత ప్రజాకవి. అభ్యుదయకవి. మానవత్వమే వారి ధ్యేయము

రచయిత రైతు పక్షపాతిగా కనిపిస్తారు. బహుశ ఆందువల్లనే తన గ్రంథానికి 'భూమిపుత్రుడు' అని నామకరణము చేశారు. తను రైతుకుటుంబములో జన్మించి వుంటాడని నా అభిప్రాయము. పుట్టిపెరిగిన వాతావరణము వ్యక్తి మనస్సుపై చెరగని ముద్రవేస్తుంది. దాని జీవిత దృక్పథము దానిచే ప్రభావితమౌతుంది.

రైతును గురించి ఆయన అన్నమాట- ఉత్పత్తిశాస్త్ర కర్షజీవి
విశ్వ ప్రజాసీకపు అన్నదాతవారు

రైతు దేశానికి వెన్నెముక అన్న విషయాన్ని సుస్పష్టముచేస్తున్నారు కృష్ణయ్య గారు. ఇదేభావాన్ని చేవున తన పద్యాలలోను, కవితలలో తన 'కృషీవలుడు'లోను వెలిబుచ్చి వున్నాడు. రైతు అన్నదాత. కాని తన అన్నానికి మాత్రము యెప్పుడు కొరత. రచయిత అన్న మరొకమాట "వాడి విశ్వరూపము దివాళా". తన నిరంతర శ్రమకు పరితము నిస్సహాయత, నిరాశ, నిస్పృహలతోకూడిన జీవితము

ఇంకా కవితలో రచయిత యిలా అంటారు-

విశ్వరీతుల ఉదయంలోంచి
ఓ సుత్తి కత్తిలా దూసుకవస్తుంది
ఓ నాగలి నాగులా లేస్తుంది

కార్మిక కర్షకుడే సమాజ పోషకుడు. వారి కాకలు కాని వారి జీవితము అంతకాక బంధితము. కనీస పు జీవనావసరాలకు సైతము పోరుకోని కష్టజీవితము వారిది. కాని యీ పరిస్థితి అవసరమూ కాదు. వారి సమాజానికి సైతము పట్టుకలదు వారికి ఇదిగే అత్యావశ్యకము అ పట్టు మీదనప్పుడు యము అన్నప్పటికీ అవుతుంది. అప్పుడు వారిని ప్రపంచములోని విశ్వక్తి అవలేదు. అంతటితో వారికి ముక్తి లభించక తప్పదు రచయిత అభిప్రాయాన్ని వివేకానందుడు కులము, సంస్కృతి, సామ్యవాదము అనే

గ్రంథ సమీక్ష

రచయిత:
మందాడి కృష్ణయ్య

ప్రతులకు: స్టూడియో చిత్రలేఖ
సునందహాల్ ఎదురుగా, చిక్కడపల్లి
హైదరాబాదు- 500020
వెల: రు. 5 లు

సమీక్షకుడు:
పి. వి. రమణారెడ్డి

పుస్తకాలములో వెలిబుచ్చివున్నారు.

'పేదలంకారం' అనే కవితలోని విషయం.

బడా కోటీశ్వరులు
పర్శాలానాయకరైతే
కూడికి లేనివారంలా

కాదికి పోవలసిందె!
ఇది దాసవమేకదా దేశప్రజలలో ఎక్కువ భాగం దరిద్రులేకదా; పేదవారి సమస్యలు పేదవానికికాక అగర్భ శ్రీమంతులకు యే విధంగా అవగాహనకు రాగలవు. అట్టివాడు పర్శాలప్రతినిధులైతే పేదలకష్టాలు తీర్చేందుకు మనసారా ప్రయత్నిస్తారా? రచయిత యింకొకచోట యిలా అంటారు

కూలిగారలు కూలివారే ప్రాస్తాయ
-ఆరడు గోర్కి అవుతాయి!

శ్రమజీవులు అనుభవించే జీవనవత్యాలను నగ్నంగా చూపగలిగేది శ్రామికుడే అని దానికి అనుభవగ్రాహ్యాలు ఇతరులయితే పూహించవలసిందే. పూహకు, అనుభవానికి హస్తిమశకాంతరమున్నది మార్క్సిమ్ గోర్కి రచనలు శ్రామికుల జీవితాలు దర్పణములాంటివి. తన అత్మకథ తానొక్కచోట శ్రమించటాన్ని మహా కవిత్వంగా అభివర్ణిస్తారు.

తొలికవితనే కవితలో 'పర్శివంద పర్శగతికి తొలికవారమే పునాది' అంటారు కృష్ణయ్యగారు. ఈవిషయంలోనేమ వారితో యేకీభవించలేకపోయినాను. 30 వ శతా

—కొనసాగింపు 11 వ పేజీలో

సులభ వాయిదాలలో లభించును.

KONARK TV
(GRINDIC-WEST GERMANY TECHNOLOGY)
VCR, VCP

ఏవాహిది శుభకార్యములకు మావద్ద వీడియో కవరేజ్ కలదు.
వివరములకు Ph: 7405

SOME THING SPECIAL
PINAKINI SUPER MARKET.
TRUNK ROAD, NELLORE.

ECTV ECTV ECTV ECTV ECTV ECTV
ఈసీ కలర్ టీవీ
దుబ్బుకు ప్రత్యామ్నాయం
చవకైనది మన్నికగలది
అధీకృత సేల్స్ & సర్వీస్ సెంటర్
గాయత్రి ఎలక్ట్రానిక్స్
(FULLY EQUIPPED SERVICE CENTRE)
15/1089, ట్రంకురోడ్, ఫోన్: 6273
(బ్రదర్స్ ఆర్మ్ పక్కనుంచి వెళ్ళగలరు)

రెండేళ్లు నిద్రపోయి ఒకేసారి కట్టమంటే ఎట్లా?

వేగాన్ని మూరింపరాని తాయుమేగ మనోవేగంతోటి విద్యుత్ చేరాన్ని కూడా చేర్చాలంటుంటాము. ఇక్కడ మీటరొక్కితే ఎక్కడో ఎంతోదూరాన వున్న రైతు వెలుగుతుంది. వేగంలో అంత తురుగైన తోడైన విద్యుత్శక్తి. తత్ఫలితంగా, బిల్లుల వసూళ్ళదగ్గరకొచ్చేటప్పటికి చదవని అధ్వాన్నంగా, అలంకారంగా తయారౌతుంటాయి.

విద్యుత్శక్తిని పెంచడానికి సరఫరాను నియంత్రించడానికి నిధులు లేవంటుంటారు. కండక్టర్ వైరు, మీటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కరవంటుంటారు. నీ బ్బంది తక్కువ అంటుంటారు. విద్యుత్శక్తి బోర్డు అప్పుకోసం ప్రయత్నాన్నే గాకుండా ప్రణాళిక సూచా చేయిస్తుంటారు. అవుతుంటే లేదు గాని నిరుద్యోగులను తీర్చడానికి తెలుగు దేశంముఖ్యమంత్రి శ్రీ రామారావు విద్యుత్ కనెక్షన్లకు హామీపడడుకు ఇస్తానన్నారు. అయన కోరికమేరకు వెళ్లిస్తే ఇక బతికి సంవత్సరాలు ఆమోదానికు కాళ్లు చెల్లిం చాల్సిన అవసరం లేదన్నమాట. దానికి అదికారులనుంచీ నీ రైతులనుంచీ ప్రతిస్పందన రాకపోయినప్పటికి అయ్యగారు ఆ పథకాన్ని మానుకున్నారు. నిధుల కొరత, నిరుద్యోగం అని విద్యుత్శక్తి

మా ప్రత్యేక విలేఖరి

బోర్డు అంటుంటగాని, వినియోగదారుల నుంచి తనకు వస్తున్న వందకోట్ల రూపాయల బకాయిలు రావలసివుంటుంటే పరిగణనకు తీసుకోదు; ఆ బకాయిలను వసూలుజేసి డబ్బుసేకరణతో అవసరం లేకుండా అభివృద్ధికార్యక్రమాలు చేపడదామనే స్పృహ విద్యుత్శక్తి బోర్డుకు రాదు; ఆ బోర్డులో సక్కువుగా వుండే ప్రతిపాదన ఇంజనీరింగ్లో అరకొరనవారేగాని ప్రణాళికలో సంబంధమున్నవాడకాదు; వాస్తవ పరిస్థితులు తెలిసినవాడకాదు! ప్రజలనుంచి పోయే శాపనార్థములు, అమాయకత్వము వున్నాడగానీ ఆపరవులు ఆలంకరించగానే వాకిట వాస్తవపరిస్థితులు మరపుకుతప్పాయి లేక తమ నిబద్ధిప్రాయాలు నిర్భయంగా వెల్లడించడానికి సిద్ధంగాలేని, ఉటంకుల సూచనలు సలహాలు ఏమీలేవు.

వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి బిల్లులిచ్చి ఒక సమస్యేకాదు. ఎక్కువ హార్స్పవర్ మోటారు బిగించి తక్కువ హార్స్పవర్గా నమోదు చేయించుకొని తరచుగుణంగా మొత్తం తగ్గించుకోవడం కన్పిస్తుంది. మొత్తం లోపాలు లేవనుకోవడం పొరపాటు. వస్తాయి కుంటుబడిన వచ్చిన రిక్కల్లా హౌస్కనెక్షన్లకు సంబంధించే. కంటిలో హెల్పర్ మోటరు రెవిన్యూ అధికారులు గమనిస్తారనుకు ఎంతరిని ఎన్నికాలం పనిచేయగలదాలాంటివా రెప్పటికీ అసలు ప్రతిదెలా తీసుకుంటారనే హెల్పరు గానీ లైన్మెన్గాని తనరిని సక్రమంగా నిర్వహిస్తే అదీ తిని, అక్రమంగా ఒక కట్టుకుంటాడంటే విద్యుత్శక్తి బోర్డుకు పట్టిన గవ్వ సవ్వంగాదు. కానీ వినియోగదారులకు తెలియని ఉపాయాలు, మార్గాలుకూడా వీరు పురేలేంచి బాగుకు దొంగతనాలనేర్పించి డాబు లాభపడుతుంటారు. విజిలెన్స్ స్క్వాడ్ వుంటుంది. దాన్ని ఒకరూట్కు వస్తారనగానే ఆ మూల్లోని విద్యుత్ తస్కరణదార్లందరికీ హెచ్చరికలు జారీ అయిపోతాయి - బహుపరాక్ అంటూ రాంతో లైన్లకు వేలాడుతుండినగడంన్నీ అదృశ్యమౌతాయి. ఆంతవరకు పనిచేయకుండిన మీటర్లన్నీ గుంగుర్లు పనిచేస్తాయి; అక్షరాలు వరకూ తెరవబడివుండిన తలుపులు 'డోర్ లాక్' అయిపోతాయి. విద్యుత్శక్తికి సంబంధించిన గ్రామీణ ప్రాంతాల్లో హెల్పర్లు, లైన్మెన్ల పరిశీలనతో తరచరాలనుంచి జరిగిపోతున్న తస్కరణ విద్యలివి.

మీటర్ రీడింగ్ తీసినప్పుడు అది ఏ నెలకానెల రెవిన్యూ అధికారులో సమోదుకావాలి. ఇప్పుడు ప్రతినెలా రీడింగ్ తీయబడడం లేదు; తీసినా అది ఎలక్ట్రిసిటీ రెవిన్యూ అధికారులవరకూవోడంలేదు; పోబులా అవి లెక్కలోకు ఎక్కడంలేదు అమర్యాదూరర్ రెవిన్యూఅధికారుకు ఒక కంబారీ లెక్కకోసం పోతే 1988 నుంచి ఆ నలుగురి రీడింగ్ మా అధికారులేవినెప్పారు అంటే ఏదు సంవత్సరాలపాటు అనంబడుకుసుబరింది వినియోగదారుని దీపిస్తున్నది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు తన బాకీవున్నా కడతారా. లింకులు తీసుకొస్తుంటారా అని గొంతు మీద కూర్చుంటున్నది. తన తప్పుకు, డిపార్టుమెంటు తప్పుకు వినియోగదారే శిక్ష అనుభవించవలసి వస్తున్నది.

విద్యుత్ బిల్లుల వసూళ్లు అధ్వాన్నంగా తయారౌతున్నాయి!

ఇప్పుడు ఇక్కడ చెప్పదల్చుకున్నది కలకాలంగా అర్థం అవు లేకుండా నిరాహంగా జరిగిపోతున్న యీ అన్యాయాలు, అక్రమాలనూర్చికాదు. కొత్తగా ఇంటికి

—కారవ 12 వ పేజీలో

సగం పొలం ఇళ్ల స్థలాల క్రింద మారినా నెల్లూరు చెరువు నీరు పారడంలేదు!

నెల్లూరు చెరువు ఆయకట్టుక్రింద రూములను కొత్తగా సర్వేచేయించాలని ఎమ్మెల్యే శ్రీ జి. కె. రెడ్డి కోరాడు. చెరువు పొడవంలోని రూములు పెద్దభాగం ఇళ్ళస్థలాలుగా మారిపోయినందువల్ల, ఇప్పుడు చిన్నరంగా ఎంతపొలం మిగిలివుందో తేల్చి, ఎగువభాగంలోని కొత్తరూములకు నీరు సరఫరాచేయాలన్నది ఆయన ప్రతిపాదన.

సకాలంలోచేసిన, సమంజసమైన ప్రతిపాదనకి టౌన్ కిరణాలోని విస్తారమైన ప్రాంతం ఇళ్ళస్థలాలక్రింద మారిపోయింది. చింతారెడ్డిపాళెం గ్రామంవరకు కూడా పొలాలు అదృశ్యమైపోయి, బట్టలేదాయి. రైతుకుడ్డుకు తూర్పుగా ముత్యాలపాళెంనుంచి కొండాయపాళెం గేటువరకు; కాలాపీనగర్; ఎ. సి. నగర్ ప్రాంతాలు అల్లిపురంరోడ్డులో రాజాపాళెం వీరుకోడ్డు వరకు టౌన్లో కలిసిపోయింది, నెల్లూరు చెరువు లెక్కప్రకారం 12 వేల ఎకరాలకు పారడంవుంది కానీ ఇప్పుడు సర్వే జరిపితే అందులో సగమైనా మిగిలివుంటు దో లేదో సందేహమే. అందువల్ల కాలువల వారీగా లెక్కతీయించి కొత్తపొలాలను ఆయకట్టుతో చేర్చవచ్చు.

ఆయకట్టు తగ్గిందనేకాని, చెరువుకాలువలు పూడిపోయినందువల్ల ఆ మిగిలిన పొలాలకుసైతం నీరు సరిగా పారడం లేదన్న అంశంకలదు. ఈ కాలువలన్నీ నెల్లూరులోకి మీదుగానే పోతున్నాయి. రోడ్డువసతికోసం కాలువలపై స్లాబులు వేశారు. అయితే అది పూర్తిగా వేయనందువల్ల, రోడ్లలోని చెత్తను కాలువల్లో కుమ్మరించే పారుఅంటాటువల్ల కాలువలు పూడిపోయాయి పూడిక తీయించేందుకు రావలదేదు చింతారెడ్డిపాళెం, రాజాపాళెం గ్రామాలలో వాడుకయ్యలకుకూడా నీరు అందడంలేదని శ్రీ ఆనం వెంకటరెడ్డి చెప్పుతున్నారు.

✧ జిల్లావార్తలు ✧

ప్రజాప్రతినిధులు, కలెక్టరు పి పబ్లిక్ డి అధికార్లు కలిసి, ఆయకట్టు రూములపై, కాలువలపై సమగ్ర అధ్యయనం జరిపించి, ఉన్నదీటి సమర్థవంతంగా వాడుకోవడానికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయడం మంచిది.

ప్రభుత్వ లెక్చరర్లకు సెమినార్కు అనుమతి

ఆంధ్ర ప్రభుత్వ గజిటెడ్ లెక్చరర్ల సంఘం నెల్లూరు జిల్లాశాఖ ఆధ్వరలో జరుగనున్న 'ఉన్నత విద్యారంగంలో దిగజారుతున్న విద్యాప్రమాణాలు- పెంచడంకు సూచనలు' అనే సెమినార్లో లెక్చరర్లు పాల్గొనడానికి హెయ్యర్ ఎడ్యుకేషన్ రైజర్ శ్రీ వెంకటకృష్ణయ్య సమ్మతించారని సంఘం కార్యదర్శి నెల్లూరు శ్రీ టి. గోపాలకృష్ణారావు తెలియజేస్తున్నారు. జిల్లాలోనిఅందరు లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ళు సెమినార్కు రావాలని ఆయన పిలుస్తున్నారు.

కలిచేడు పిడుగు బాధ

5 తేదీ జరిగిన వడగండ్లవానకు సిద్దాపురం మండలం కలిచేడులో ఒకగిరిజనుడు బలైపోయాడు. మధ్యాహ్నం 3 గంటలకు పొలాల్లో దేడుసెగ పెరగడానికి మాటికి వెళ్ళిన కొండ్ల కొత్తయ్య (30) పై పిడుగుపడింది; అక్కడిక్కడే చనిపోయాడు.

కోట "పిల్లఖీముడు"

కోట చిత్రాలు కలాం తెలిసిన్నటి నల్ల దన్నిచుకున్నారు.

ఇనమడుగు ఆరోగ్యదినం

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 7 తేదీ కోవూరు మండలం ఇనమడుగులో ఒక సభ జరిగింది. డి.ఎం అండ్ హెచ్ ఒ డాక్టరు కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. కలెక్టర్ శ్రీ కె. రాజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఆరోగ్యవంతమైన కాలాలకంటు ఎంపికకలిగి బహుమతులిచ్చారు. పిల్లలకు, గర్భిణీస్త్రీలకు టీకాలు వేశారు ఆరోగ్యకరమైన నివ్వహించి వెయ్యిమంది రోగులకు ఉచితంగా మందులు పంచిపెట్టారు.

వెంకటాచలం ఆరోగ్య కేంద్రంలో వ్యభిచారం?

వెంకటాచలంలోని ఆరోగ్య కేంద్ర భవనం వ్యభిచార కేంద్రంగా మారిపోయిందని సంగాయతి సక్కుడు శ్రీ ఎం. పెంచలయ్య ప్రశ్నిస్తున్నారు. ఈ కేంద్రంలో పనిచేసే డాక్టరు ఉదయం ఒక గంట మాత్రమే నెల్లూరునుంచి వచ్చివెళ్లాడట. ఆయనతోపాటు సిబ్బందికూడా సెలవు తీసుకుంటారట. అదర్వాత ఈ భవనం వ్యసనపరులకు వసతికేంద్రంగా మారి

—కారవ 10వ పేజీలో

S. V. S. కట్ పీసెస్

శిఖరంవారి వీధి నెల్లూరు ఫోన్: 4578

27.8.90 తేదీ జరిగిన మా బెనిఫిట్ స్కీములో మొదటి బహుమతి మారుతీ కారును పొందినవారు కూపన్ నం. 1882 సయ్యద్ ఖాదరీబాషా S/O. మీరాసాహెబ్, కాకివల్లి నెల్లూరుజిల్లా 25 బహుమతి బహుమతి ప్రైజ్- కూపన్ నం 804 82 బహుమతి పోర్టబుల్ టి.వి. నం. 2450 పై నంబర్లు కలిగిన కూపన్లు వచ్చి తమ బహుమతులు తీసుకొని పోగలరు

లయన్స్క్లబ్ — నెల్లూరు

ఉచిత ఆక్సిజన్ సిలిండర్లు

నెల్లూరు లయన్స్క్లబ్వారు మనిషి ప్రాణాన్ని నిలిపే ప్రాణవాయువు ఆక్సిజన్ సిలిండర్లు అవసరమైనవారికి ఉచితంగా ఇస్తారట. ఈ శిఖరంవారిని సంప్రదించండి.

డా॥ కె. సత్యనాథ్ రామమన్నార్ ఆస్పత్రి సంతపేట, నెల్లూరు ఫోన్: 3479

డా॥ ఎన్. రామమోహనరావు B.D.S బస్టాండ్ రోడ్, నెల్లూరు ఫోన్:

మద్రాసు నుండి గ్యాస్ట్రో ఎన్టిరాలజిస్టు రాక

డా॥ కె.వి.ఎస్. ప్రసాద్ M.D. (Gen), D M. (Gastro)

జీర్ణకోశము, ప్రేగులు, మరియు లివరు వ్యాధుల స్పెషలిస్టు

16.4.90 తేది ఆదివారం ప్రతినెల మొదటి మరియు మూడవ ఆదివారములలో నెల్లూరు వస్తారట. గ్యాస్ట్రోస్కోపీ ఆధునిక పరీక్షకోసం కడుపులో పూత వుందు, క్యాన్సరు, మరి రోగములు నిర్ధారణ చేసెదరు (ఈ పరీక్షకు బాగా కడుపులో రాసలెము) సంప్రదించుటకు:

సింధూర నర్సింగ్ హోమ్

దర్గామిట్టు, నెల్లూరు. ఫోన్: 2045

నూతన ప్రారంభం

బొగ్గవరపు టెక్స్టైల్ షోరూం

(పెద్దపోస్టాఫీసు ప్రక్కవీధి)

శిఖరంవారి వీధి, నెల్లూరు ఫోన్: 4572

మా షోరూం ప్రారంభ శుభసందర్భంలో రంజాన్ పండుగకు మా వద్ద కొనే వస్త్రములపై 5% నుండి 10% రిబేటు 27-4-90 వరకు ఇవ్వబడును. ఈ అవకాశాన్ని వినియోగించుకొనవ కోరుచున్నాము.

నెల్లూరు నలుచెఱగుల్లో

విశేషములు

జనార్దనరెడ్డి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి ఈరోజు (18 తేది) రాత్రి విడుదల నుంచి బాలాజీకి వస్తారు; 14 తేది పొయం త్రం 4 నుంచి 6.30 గంటల వరకు నెల్లూరు ఇరిగేషన్ ఆఫీసులో ఏ.టి.టి.డి. వ్యవహారాలు చక్కబెడుతారు. 6.30 గంటలకు రోజువారీ పెట్రోల్ బాంకు పైదారంలో ఉన్నిగే అంబేద్కర్ విగ్రహోత్సవ వేడుకలో పాల్గొంటారు. 15 తేది రాత్రి, వెంకటగిరి ప్రాంతంలో తాత్కాలికంగా చూసుకొని, రాత్రికి మద్రాసు వెళ్తారు.

నెల్లూరులో విశ్వనాథ్ సినిమా షూటింగ్

జాతీయ కళాతపస్వి కె. విశ్వనాథ్ నూతనసినిమా 'సినిమాపై సినిమా' షూటింగ్ నెల్లూరులో జరుగుతుంది. కస్తూరిబాగాక్షే రంగోళ్లయిమాస్ స్టుడియో, పైడింగ్ దృశ్యాలు తీస్తున్నారు. రంగ్రహీరోలు, కళాకారులు, మహిళలు ఉంపుగా గైకొంటారు వచ్చేస్తున్నారు. 18 తేది షూటింగ్ సందర్భంగా ఒక జాతర జరిగి, పట్టణానికు రద్దీపేట తగ్గింపు; డాక్టర్ ఎం. శ్రీకరరావు ఆస్పత్రితో కట్టుకట్టించు బాని అక్కడ షూటింగ్ కొనసాగిస్తున్నారు.

మైపాడు బీచ్ మృత్యు బిలమై పోయిందేమిటి?

నెల్లూరు చిన్నబజారు ప్రాంతం ఆంధ్రా బ్యాంకుఉద్యోగి శ్రీ కొణిజేటి రమేష్ రేతేది ఉదయం మైపాడు బీచ్‌లో సముద్రంపాలై పోయారు. రమేష్, మరి 80 మంది బ్యాంకు ఉద్యోగులతోకలిసి విహార యాత్రగా మైపాడు బీచ్‌కి వెళ్ళారట. అందరూ ఒడ్డునవుండే, ఆదుగుమాత్రం సముద్రంలో స్నానానికి వెళ్లారట ఉన్నట్టుండి ఒక పెద్ద అలేసి వారంద సీ సముద్రంలోపలకు లాక్కుపోయిందట సమయానికి అక్కడున్న పర్యటకులు లోపలకు దూకి ఇద్దరుగురిని కాపాడగలిగారు. రమేష్ ప్రాణాలను మాత్రం సముద్రుడు దగ్గ మింగి, శవాన్ని అందర్వారా ఒడ్డుకు తేల్చాడు. విషాదార్థం బీచ్‌కు వెళ్ళిన బ్యాంకు సిబ్బంది విషణ్ణహృదయాలతో తిరిగివచ్చారు.

రమేష్, ట్రంకురోడ్డులోని మెహిసీ స్టోర్స్ యజమాని శ్రీ కొణిజేటి సత్యనారాయణ కుమారుడు; ఇరవైఎనిమిదేళ్ళ అవివాహితుడు. చెల్లెలి కొడుకును కోల్పోయిన బాధ కుటుంబానికి ప్రగాఢసంతాపం తెలియచేస్తున్నాము.

మైపాడు బీచ్ ఎందుకనో మృత్యుబిలంగా మారిపోయింది. ఎందరో అమాయకుల ప్రాణాలను సముద్రుడు నిర్దాక్షిణ్యంగా పొట్టన పెట్టుకుంటున్నాడు. కోచింగ్ సెంటర్ పిల్లలు నలుగురి విషాద మరణం సంభవించి ఏళ్ళాదికాకముందే, రమేష్‌బాబు ప్రమాదం ఎవరినైనా నివ్వెరపరచేదే. సముద్రతీరాన్ని సమగ్రంగా అధ్యయనం చేయించి, విహారయాత్రలకు అనువైనవో, కాదో తేల్చడం అవసరం. అప్పటివరకు బీచ్‌కు యాత్రికులు రాకపోకలను నిషేధించడానికి కలెక్టరుగారు చర్యలుతీసుకోవాలి.

పట్టిపుణ్యానికి ప్రాణంపోయింది

స్పిన్నింగ్ మిల్ కార్మికుడు శ్రీ ఎ. వీరాస్వామి (66) 10 తేది రాత్రి పట్టిపుణ్యానికి ప్రాణం పోగొట్టుకున్నాడు. రాత్రి 12 గంటలప్పుడు ఫ్యాక్టరీ నుంచి ఇంటికి పోతుండినాడట. పి ఎస్ జె 3177 స్టాండర్డ్ బ్యాక్ శరవేగంతో రోడ్డుపై పోతూ, హఠాత్తుగా ఎదురు వచ్చిన ఒక ఆటోనుఢీకొట్టబోయి, రోడ్డు-కా డ్యాన్సు రేగి, బోల్తాపడింది. ఆ సమయంలో రోడ్డు ప్రక్కన నడచిపోతు రక్త వీరాస్వామి ఆ బ్యాక్ క్రింపడి, అక్కడికక్కడే చనిపోయాడు మరొక కార్మికుడు శ్రీ పి. మారిముత్తుకూడా అదే బ్యాక్ క్రింపడి గాయాలతో మద్రాసు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. బ్యాక్ కన్యాకుమారి నుంచి వస్తుందంట.

లారీ బోల్తాపడి తొమ్మిదిమంది చావు

కలిగిరి మండలం, కృష్ణారెడ్డిపాళెం సమీపంలో 10 తేది ఉదయం ఒకలారీ బోల్తాపడి తొమ్మిదిమంది దుర్మరణం పాలైనారు. కోవూరునుంచి ఇటుకలు తీసుకొని కొండాపురానికి వెళ్తుండిందట లారీ; కలిగిరి దగ్గర 25 మంది ప్రయాణికులు లారీపై ఎక్కారట; మరొక ఏడుమంది కూలీలు అప్పటికే లారీపై వున్నారు. వేగంగా పోతూ, ఒకమలుపుదగ్గర బ్రేక్ వేయాల్సి రావడంతో అస్సీదుకు బోల్తాపడిపోయింది. క్రింద మనుషులు, పైన ఇటుకరాళ్ళు పడ్డాయి. అందరూ చితికిపోయారు. దుర్ఘటనలోనుండి వచ్చి రాళ్ళు తీసేలోగానే 9 మంది ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. తక్కినవారిని ఆస్పత్రులో చేర్చివున్నారు.

లారీపై ప్రయాణం ప్రమాదమని తెలిసీ ఎందుకు అంత మూర్ఖంగా వారిని ఎక్కుతారో మరి!

మెట్లిన్స్ క్లబ్ కార్యవర్గం

మెట్లిన్స్ క్లబ్ ఎన్నికలలో గెల్చిన వారు వీరూ- అధ్యక్షుడు : పలగాని సుధాకర రెడ్డి; కార్యదర్శి : మేనకూరు సీతారామరెడ్డి; కోశాధికారి : మెట్టా చంద్రశేఖరరెడ్డి; సభ్యులు- పులిమి దివాకరరెడ్డి, కెజవాత సుందరరామరెడ్డి, చిల్లకూరు సురేర్ రెడ్డి, మెట్టా సుబ్బారెడ్డి, కలవకూరు చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ పి. పెంచలయ్య, కలవకూరు శ్రీనివాసులురెడ్డి, టి. కృష్ణారావు.

వీరిలో చివరి నలుగురూ కె. వి. ఆర్. చంద్రయ్య పర్షియులు; తక్కినవారు కె. కె. అనం మాటుమ సభ్యులు.

మెట్టా చంద్రశేఖరరెడ్డి వర్గ మిత్రులు కరతు క్లబ్బును పట్టుకోగలిగారు!

అపోలో డాక్టర్‌తో లయన్స్ వైద్యం

నెల్లూరు లయన్స్ క్లబ్, లేడీస్ క్లబ్‌లు కలిసి 8 తేది రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో ఉచితకంటివైద్యశిబిరం(గ్లాస్టో ఎండోస్కోపి) శిబిరం నిర్వహించాయి. మద్రాసు అపోలో డాక్టరు శ్రీ పి. ద్వారకనాథరెడ్డి 250 మంది రోగులను ఉచితంగా పరీక్షించడమేకాక, అవసరమైన వారందరికీ ఉచితంగా చేశారట.

శిబిరాన్ని పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హెచ్. ఎస్. గోపాలరావు ప్రారంభించారు. లయన్స్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనాథ్, కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ పాల్గొన్నారు.

భక్రాజాల ఆవేదన

జనిజారైతు రాజకీయ పార్టీలో (మార్చి 16 తేది సంచిక) 'భక్రాజీయం' అనేపదం వాడినందుకు నె. జి. భక్రాజా సంఘాన సంఘం సన తెల్పుతూ తీర్మానంచేసింది. తమ కులాన్ని స్తోత్రపాఠాలుచేసే భవుకవాడు రాజీయవాదులకు ముడిపెట్టి పోలికతెల్పి వ్రాయడం తమందరినీ అవమానించడంగానే భావిస్తున్నామని సంఘం ఆవేదన వ్యక్తంచేసింది.

'భక్రాజీయం' అనేపదం చిలేకడుంకు అంటాపైపోయిన రాడుకపదం; దాన్ని

—కొరవంగ పేటిలో

Appolo English School

Opp, Nippo, Savithri Nagar, Nellore-4

C. B. S. E. Syllabus
Hostel Facilities Available
Transportation FacilitiesA vialable
Wanted Lady Teachers & Aayammas

